క్లుప్తంగా

బ్రహ్మన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



బొల్లాపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైఎస్సార్ సీపీ గెలుపునకు మండల జెడ్పీటీసీ రామావతు భీమిబాయితో కలిసి పార్టీ నాయకులు శనివారం మేళ్లవాగు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి గడచిన ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమల గురించి వివరించారు. 2024లో మరోసారి పార్టీని అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. మే 13న జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా పి.అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా బొల్లా బ్రహ్మ నాయుడులకు ఓటు వేసి గెలిపించాలని, ప్రజలను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో జెడ్పీటీసీతో పాటు గ్రామ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ



ఈపూరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి భార్యకు ఈపూరు సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం ఇన్సూరెన్స్ చెక్కును పంపిణీ చేశారు. మండలంలోని చిట్టాపురం గ్రామానికి చెందిన మెట్టిల ఆదినారాయణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అయితే అతను ఈపూరు సహకారం సంఘంలో సభ్యుడై లోన్ పొంది ఉండటం వల్ల అతనికి ఇన్సూరెన్స్ వర్తించిందని ఈపూరు సహకార సంఘం అధ్యక్షులు బొల్లా బుజ్జి తెలిపారు. ఇందులో భాగంగా రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును ఆయన భార్య మెట్టిల గంగాభవానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చౌడయ్య, సొసైటీ సీఈవో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి పలువురు చేరిక



శావల్యాపురం: మండలంలోని శానంపూడి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ సీపీలోకి శనివారం చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అంటేనే పేదల పార్టీ అని టీడీపీ పెత్తనందార్ల పార్టీ అన్నారు. ఈక్రమంలో 15 కుటుంబాలకు చెందిన టీడీపీ వారందరు వైఎస్సార్ సీపీలోకి చేరగా పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొన పాటి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చెన్నంశెట్టి రంగారావు, సుబ్బారావు పాల్గొన్నారు.

పెదకంచర్లలో...

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ రూరల్ మండలం పెదకంచర్ల గ్రామం నుంచి 20 కుటుంబాలకు పైగా తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే బొల్లా సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లల్లో చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు కార్యకర్తలు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరిని కుటుంబసభ్యులుగా భావించి అన్నివిధాలా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒంటేరు ఆంజనేయులు పాల్గొన్నారు.

శాస్త్రీయ శోధనే దేశ ప్రగతికి జీవం



యడ్లపాడు: ప్రజల మధ్య చీలికలు..వైషమ్యాలను పెంచుతూ సమాజ పురోగతికి అడ్డుగోడలా భావవాదం నిలుస్తుందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహణ కొనసాగుతున్నాయి. స్థానిక నారాయణ ఇంగ్లిష్ మీడియా స్కూల్లో జరిగే సమ్మర్ క్లాసుల్లో భాగంగా శనివారం విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచన అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భావవాదం, భౌతిక వాదం అనే రెండు అంశాలపై అవగాహన కల్పించారు. యడ్లపాడు అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు, మాజీ ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ పోపూరి గంగయ్య చౌదరి, సభ్యులు ముత్తవరపు రవీంద్రబాబు, పీఆర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు నూతలపాటి కాళిదాసు, నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ చెరుకూరి సృజనచ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊర్లు చిన్న - అభివృద్ధిలో మిన్న


- జాలాది, జగ్గాపురం రూపురేఖలు మార్చిన జగనన్న ప్రభుత్వం
- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్తులకు చేరువ
- రెండు పంచాయతీలు
- నాలుగు వేల జనాభా
- నాలుగేళ్లలో రూ.30.65 కోట్ల లబ్ధి
- డీబీటీ ద్వారా రూ.18.73 కోట్లు
- నాన్‌డీబీటీ పనులతో రూ.11.92 కోట్ల అభివృద్ధి

ఆ రెండు గ్రామాలకు అప్పట్లో అభివృద్ధి, సంక్షేమం అంటే ఏమిటో తెలియదు. 2019లో జగనన్న పగ్గాలు చేపట్టిన తరువాత ఆ రెండూ గ్రామస్తులకు చేరువయ్యాయి. రహదారులు, ఆర్బీకేలు, సచివాలయం, డ్రెయిన్లు.. ఇలా ఒకటేమిటి ఇవాళ ఆ గ్రామాల్లోకి ఒక్కసారి అడుగుపెడితే అభివృద్ధికి కేరాఫ్ అన్న భావన వచ్చేస్తుంది. వైఎస్సార్ సీపీ పాలనలో జాలాది, జగ్గాపురం గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ఓమారు పరిశీలన చేసుకుంటే...

యడ్లపాడు: అభివృద్ధి.. సంక్షేమానికి దూరంగా ఉన్న మారుమూల గ్రామాలవి. జాలాది, జగ్గాపురం రెండు వేర్వేరు పంచాయతీలే అయినా గ్రామ సచివాలయం ఒకటే. రెండు గ్రామాల్లో 95 శాతానికిపైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వారే ఉన్నారు. జాలాది సచివాలయంలో కేవలం 4,182 జనాభా కలిగిన ఈ రెండు పంచాయతీల్లో గత ఐదేళ్లుగా కొత్తమార్పు దిశగా పరుగులు దీస్తున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలనలో సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థలతో ఈ ప్రగతి సుసాధ్యమైంది. రాజకీయాలకు అతీతంగా ఈ రెండు ఊళ్ల స్వరూపమే నేడు మారిపోయింది. వైఎస్సార్‌సీపీ అమలు చేస్తోన్న నవరత్న పథకాల పాటు మరో 28 సంక్షేమాలు ఈ రెండు గ్రామాల ప్రజలకు జగనన్న ప్రభుత్వంలో రూ.30,65,93,032 కోట్ల లబ్ధి చేకూరింది. వీటిలో ఇరుగ్రామాలకు చెందిన 6,831 మందికి రూ.18,73,87,040 సంక్షేమ పథకాల లబ్ధి కాగా, నాన్ డీబీటీ ద్వారా 2230 మందికి రూ.7,12,57,902 అభివృద్ధి జరిగింది. అదనంగా పంచాయతీ, మండలం, ఉపాధి పలురకాల గ్రాంట్లతో ఈ రెండు గ్రామాల్లో రూ.4,79,48,090 కోట్ల పనులు జరిగాయి.



జాలాదిలోని నిర్మించిన సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్‌సెంటర్ల భవనాలు



జాలాది గ్రామంలోని జగనన్న కాలనీలో వెలిసిన భారీ ఇళ్ల నిర్మాణాలు

జాలాదిలో రూ.3,18 కోట్లకు పైగా ప్రగతి

సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ భవనాలు, ప్రహరీ రూ. 98.30 లక్షలు, అంతర్గత, ఎదురు సీసీ రోడ్లు, డ్రైన్లు రూ.40 లక్షలు, దక్షిణం బజారు సీసీ రోడ్డు రూ.3 లక్షలు, బీసీ, ఎస్సీలకు వేర్వేరుగా జగనన్న కాలనీల్లో 1.5 సెంట్ల చొప్పున 202 మందికి స్థలాలు పంపిణీ, లేఅవుట్‌కు అదనంగా రూ.33,58,600లతో 48 సెంట్ల భూమి కొనుగోలు. రెండు లేఅవుట్ల చదును, మౌలిక సదుపాయాలకు రూ.57,63,490, ఎస్సీకాలనీ-గుత్తావారిపాలెం మార్గం రూ.3 లక్షలు, ఎస్సీ కాలనీలోని ఎంపీపీఎస్ స్కూల్ మనబడి నాడు-నేడు కింద రూ.18 లక్షలు, అదనంగా మరో రూ.లక్షతో పాఠశాలకు ప్రహరీ నిర్మాణం, బీసీ కాలనీ, సచివాలయంలో పబ్లిక్ టాయిలెట్ రూ.6 లక్షలు, అవి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. అలాగే ఎస్సీకాలనీ సీసీ రోడ్డుకు రూ.10 లక్షలు, రెండు జగనన్న కాలనీలకు స్వాగత ద్వారాలు కింద రూ.18 లక్షలు మంజూరై ఎన్నికల కోడ్ కారణంగా పనులు నిలిచాయి. నక్కవాగు కరకట్టలపై గండ్లు పూడ్చివేతకు రూ.30 లక్షలు విడుదల కాగా, రూ.20 లక్షలతో జగ్గాపురం నుంచి తుర్లపాడు వరకు గండ్లు పూడ్చగా, మరో రూ.10 లక్షలు పూర్తి చేయాల్సి ఉంది. ఇవిగాక పంచాయతీ బిల్డింగ్ ఆధునీకరణ పనులు, ఎస్సీకాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, గ్రామంలో తొలిగా వీధిదీపాలన్నీ ఎల్ఈడీ బల్బులు, రెండు జగనన్న కాలనీల్లో ట్రాన్స్‌ఫార్మర్లు వీధి దీపాలు ఏర్పాటు చేశారు.



జాలాది గ్రామ సచివాలయం వీధిలో వేసిన సీసీ రోడ్డు



జగ్గాపురంలో రూ.1.60 కోట్లకు మించి అభివృద్ధి

నాడు-నేడు కింద హైస్కూల్‌కు రూ.1.14 లక్షలు, ప్రైమరీ స్కూల్‌కు రూ.18 లక్షలు, అంగన్‌వాడీ భవనంకు రూ.12 లక్షలు, దాని ప్రహరీ నిమిత్తం రూ.3 లక్షలు, పశువైద్యశాలకు ప్రహరీ నిర్మాణం రూ.7 లక్షలు, గ్రామం నుంచి కారుచోల డొంకరోడ్డు రూ.1.30 లక్షలు, శివాలయం నుంచి నక్కవాగు వరకు రోడ్డు రూ.3.50 లక్షలు, జగనన్న కాలనీ 68 మందికి నివేశన స్థలాలు పంపిణీ, ప్లాట్ల లెవలింగ్, మౌలిక సదుపాయాలకు రూ.18 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశారు. జగనన్న కాలనీలో గ్రామానికి చెందిన 68 మందికి నివేశన స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణాలకు గ్రామస్తులకు 68 ప్లాట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.1.80 లక్షలు మంజూరు చేశారు.



నాడు-నేడు నిధులతో రూపురేఖలు మారిన జగ్గాపురం జెడ్పీ హైస్కూల్



నాడు-నేడు నిధులతో కార్పొరేట్ స్కూల్‌లా మారిన జగ్గాపురం ప్రాథమిక పాఠశాల



జగ్గాపురంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రం

ఊరు మారింది



జాలాది గ్రామం ఆవిర్భావం తర్వాత ఇంతగా అభివృద్ధి జరిగింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే. ఊరు చిన్నదే అయినా అభివృద్ధి మిన్నగా జరిగింది. సచివాలయ భవనాలు, జగనన్న కాలనీ, రోడ్లు, డ్రెయిన్లలో అక్కడే కొత్తగా ఓ ఊరు వెలిసినట్లయింది.

-ఘంటా శంకర్, వైఎస్సార్ సీపీ యడ్లపాడు మండల అధ్యక్షుడు జాలాది

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ-ఇళ్ల పథకంతో జలాది, జగ్గాపురం గ్రామాల్లో 270 మందికి పట్టాలు పంపిణీ చేశారు. వారి ఇంటి నిర్మాణాలకు రూ.1.80 లక్షల చొప్పున ఆర్థికసాయం అందించి వారి సొంతింటి కలను సాకారం చేశారు.

-కట్టా రత్నకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు, జాలాది

రెండు స్కూళ్లకు రూ.1.32 కోట్లు



నాడు-నేడు ద్వారా రూ.కోటి 32 లక్షలకు పైగా నిధులతో జగ్గాపురంలోని జెడ్పీ హైస్కూల్, ప్రైమరీ స్కూల్స్ కార్పొరేట్‌లు మారాయి. పేద కుటుంబాల పిల్లలకు వరంగా అందించిన సీఎం జగన్ రుణం ఎప్పటికీ తీర్చుకోలేం. అలాగే అన్ని వర్గాల వారికీ సంక్షేమ పథకాలు, ఇంటి పట్టాలు దక్కాయి.

-తెనాలి అంకమ్మరావు, జేసీఎస్ కన్వీనర్, జగ్గాపురం

ఆరోగ్యంపై పూర్తి భరోసా



సీఎం జగన్ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థతో సంక్షేమ పథకాలే కాదు ప్రజలకు ఆరోగ్యానికి పూర్తి భరోసా కల్పించారు. నాడు-నేడుతో హాస్పిటల్స్ మెరుగు, ఆరోగ్యశ్రీ, జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో పేదల ఆరోగ్యం బాగుపడింది.

-పందులు బుల్లెబ్బాయి, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు, జగ్గాపురం

ఎన్నికల్లో కూటమి భూస్థాపితం ఖాయం

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయడు
- తెలుగుదేశం పార్టీలో పెత్తందార్ల వ్యవస్థ
- గ్రామాల్లో టీడీపీ నాయకులు బెదిరిస్తున్నారు
- ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఏనుగుపాలెం ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

శావల్యాపురం: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భూస్థాపితం అవుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్పష్టం చేశారు. శనివారం మండలంలోని శానంపూడి, మతుకుమల్లి, ముండ్రువారిపాలెం, చినకంచర్ల, పిచికలపాలెం, గుంటుపాలెం, వయ్యకల్లు తదితర గ్రామాలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలను టీడీపీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఓడిపోతామని భయపడి టీడీపీ నాయకులు గ్రామాల్లో అలజడులు గొడవలు, అల్లర్లు సృష్టించడానికి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఖండించారు. అలాగే శావల్యాపురం మండలంలో వేల మెజార్టీ వస్తుందని టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. మతతత్వ పార్టీలతో పొత్తులు పెట్టుకున్న కూటమిని ప్రజలు బంగాళాఖాతంలో కలిపి వేసే రోజు దగ్గర పడిందన్నారు. దేవుడు, ప్రజల ఆశీస్సులతో అఖండ మెజార్టీతో వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజాదరణ కల్గిన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.



మతుకుమల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ వినుకొండ రూరల్ మండలంలోని ఏనుగుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కుటుంబ సభ్యులు శనివారం ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లా స్వప్న, మణికుమారి, గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించండి

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టరు పాలుబోయిన అనిల్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని పోట్లూరు, కనమర్లపూడి, వేల్పూరు, తదితర గ్రామాల్లో వడ్డెర హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ల వెంకట్ విస్తృత స్థాయిలో ప్రచారం కార్యక్రమం శనివారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. ఇరువురినీ అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భీమని అంకారావు, ఎంపీటీసీ సభ్యులు దేవనబోయిన పోతురాజు, మండల కోఆప్షన్ సభ్యులు దూదేకుల హుస్సేన్, బీసీ నాయకులు పోట్లూరి ఏడుకొండలు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ముట్లూరి సత్యం, కొణతం ఏరుకలరెడ్డి, పోట్టిపాటి శ్రీను, ఈశ్వరయ్య, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను ఆదరించండి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- పట్టణంలోని 28వ వార్డులో ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా కావటికి నీరాజనాలు

చిలకలూరిపేట: సార్వత్రిక ఎన్నికల్లో పేదల ప్రతినిధులుగా వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్, అలాగే చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ బరిలో ఉన్న తనను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కావటి శివనాగ మనోహర్ నాయుడు అభ్యర్థించారు. పట్టణంలోని 28వ వార్డులో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించారు. వార్డులోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక సమస్యల్ని వార్డు ప్రజల నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా వార్డు ప్రజలకు కలిగిన సంక్షేమ, అభివృద్ధి లబ్ధి వివరాలను తెలియజేశారు. గత టీడీపీ ప్రభుత్వం మేనిఫెస్టోలో 600 హామీలను ఇచ్చిన ఒక్కటీ నెరవేర్చలేదని ప్రజలకు గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో సూపర్ సిక్స్ అంటూ వాగ్దానాలను ఆరింటికి కుదించారన్నారు. అవికూడా అమలుకు సాధ్యం కావని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం, చేసేదే చెప్పే నిజాయితీగల నాయకుడు జగనన్న అన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పారదర్శక పరిపాలన సాగించిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లను వేసి నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా అనిల్‌కుమార్‌ను, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అఖండ మెజార్టీ చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ములకలూరి బాజిమున్నీ, నాగూర్ మీరా, 29వ వార్డు కౌన్సిలర్ షేక్ యూసుఫ్ అలి, నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా కావటితో కలసి విజయచిహ్నం చూపిస్తున్న మహిళ



ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని వృద్ధుడిని అభ్యర్థిస్తున్న కావటి

టీడీపీతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● 26వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
● ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసిన డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: టీడీపీ నాయకులు ఏదో ఒక ఆశ చూపించి యువతీ యువకులకు కండువాలను కప్పి పార్టీలో చేరినట్లుగా ప్రకటిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పెద్దచెరువు 26వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ తమ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ టీడీపీ నాయకుల మోసపు మాటలు నమ్మి ఆ పార్టీలో చేరిన ఐదు కుటుంబాలతో కలిసి 25మంది యువకులు ఓర్సు శంకర్ నాయకత్వంలో పార్టీలో చేరటంపై సంతోషం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో పాటు తనను, ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించుకోవాలనే ఆలోచన ప్రజల్లో ఉందన్నారు. ఒక దుష్ప్రచారం కోసం పార్టీలో చేరుతున్నట్లుగా టీడీపీ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. పార్టీలో చేరిన తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి, రొంపిచర్ల మాజీ జెడ్పీటీసీ బ్రహ్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ చల్లా శ్రీనివాసరావు, కొమ్మసాని కమలాకరరెడ్డి, మారూరి రామ లింగారెడ్డి, షేక్ మాబు, షేక్ నాగూల్ మీరా, అంజిబాబు, ఏరువ కోటిరెడ్డి, హాలీవుడ్ రఘు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వార్డు ఎన్నికల ప్రచారంలో ఓటు వేయాలని ఓ మహిళను కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

మూడు గ్రామాల్లో ...

రొంపిచర్ల: మండలంలోని సుబ్బయ్యపాలెం, కొనకం చివారిపాలెం, గోగులపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన డాక్టర్ గోపిరెడ్డికి గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఐదు ఏళ్లలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ప్రజల ముంగిటకు సంక్షేమ పథకాలను అందించటం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. ప్రజలందరూ మరోమారు వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ గ్రామాల్లో గడపగడపకు తిరిగి ఓటు వేయాలని కోరారు. ప్రచార రథంపై నుంచి అభివాదం చేస్తూ ఓట్లను అర్థించారు. గ్రామాల్లో అందరిని పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రచారం సాగించారు. గ్రామంలోని మహిళలు హారతులు పట్టి, పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అనారోగ్యంతో ఉన్న పలువురు వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారికి కొండంత ఆనందాన్ని కలిగించారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ గడ్డం వెంకట్రావు, జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, గానుగపంట ఉత్తమ్‌రెడ్డి, ముంద్రు హరినారాయణ, చపారపు గోపాల్ రెడ్డి, గాడిపర్తి సీతయ్య, పునుగోటి వెంకట్రావు, నాసరరావు, రామాంజనేయులు, రామయ్య, మోతుకూరి వెంకటేష్, గుండాల వెంకటేష్, కాల్వ చిన్న, చపారపు సంజీవరెడ్డి, పల్లపు అంజయ్య, బత్తుల రామకృష్ణ, బండి సుబ్బారావు, శ్రీను, కోటయ్య పాల్గొన్నారు.



రామిరెడ్డిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ సుస్మితారెడ్డి

రామిరెడ్డిపాలెం డాక్టర్ సుస్మితారెడ్డి ఎన్నికల ప్రచారం

రొంపిచర్ల: మండలంలోని రామిరెడ్డిపాలెం గ్రామంలో డాక్టర్ గోపిరెడ్డి సుస్మితారెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ సభ్యుడిగా డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం సాగించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ కరపత్రాలను అందజేస్తూ ప్రచారం సాగింది. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలన్ని రానున్న రోజుల్లో కొనసాగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని గద్దెనెక్కించాలని ఆమె కోరారు. గ్రామానికి వెళ్లిన డాక్టర్ సుస్మితారెడ్డికి బొట్టుపెట్టి ఇంటింటికీ ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి తిరుపతిరావు, రాజనాల నాగిరెడ్డి, పాలూరి పేరిరెడ్డి, బీరం భాస్కర్ రెడ్డి, రాజనాల పోలిరెడ్డి, ఇండెల శ్రీనివాసరెడ్డి, రాజనాల వెంకటేశ్వరరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

● **ఫ్యానుకి బుల్లి 'ఫ్యాన్స్'**



పనులు చేసుకుని ఇంటికి వచ్చి.. ఫ్యాను కిందకు చేరితే హాయిగా సేదతీరిపోవచ్చు. అదే ఫ్యాను గుర్తు మన వద్దే ఉంటే తెలియని భరోసా లభిస్తుంది. ఇదే ఎదురుపడింది శనివారం నరసరావుపేటలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన డాక్టర్ గోపిరెడ్డికి. ఓ మాతృమూర్తి తన కుమార్తెతో కలసి ఇలా ఫ్యాను గుర్తు కలిగిన బెలూన్‌ని చేతపట్టుకుని అభ్యర్థికి చూపిస్తూ కనిపించడంతో ఆయన ఉబ్బితబ్బిబ్బయ్యారు.

–నరసరావుపేట

నేడు వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం ఇలా ...

నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ తరఫున నాయకులు నియోజకవర్గంలో ఆదివారం ఈవిధంగా ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉదయం 7 గంటలకు రామిరెడ్డిపేటలోని రాంకీ ఫౌండేషన్ సమీపంలో ఇనగంటి శ్రీనివాసరెడ్డి ఇంటిలో బ్రేక్‌ఫాస్ట్‌కు ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్‌తో కలిసి హాజరవుతారు. ఉదయం 7.30కు పట్టణంలోని 27, 28, 29, 30, 31 వార్డుల్లో ప్రచారం కోసం పాతూరి శివాలయం దగ్గర నుంచి ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌తో కలిసి ప్రచారం రథంపై నుంచి రోడ్డుషోగా బయలుదేరుతారు. ఉదయం 10 గంటలకు ములకలూరు గ్రామ ఎన్నికల ప్రచారంలో ఇరువురూ పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు జమిందారు పంక్షన్ హాలులో ఆర్యవైశ్యులు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో ఇరువురు పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పాల్గొంటారు. సాయంత్రం 5.15కు డాక్టర్ గోపిరెడ్డి సుష్మిత పట్టణంలోను, 5.30కు 40 మందితో కూడిన డాక్టర్ల బృందం పట్టణంలో ఎన్నికల ప్రచారం చేస్తారు.

బ్రహ్మన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



బొల్లాపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైఎస్సార్ సీపీ గెలుపునకు మండల జెడ్పీటీసీ రామావతు భీమిబాయితో కలిసి పార్టీ నాయకులు శనివారం మేళ్లవాగు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి గడచిన ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమల గురించి వివరించారు. 2024లో మరోసారి పార్టీని అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. మే 13న జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా పి.అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా బొల్లా బ్రహ్మనాయుడులకు ఓటు వేసి గెలిపించాలని, ప్రజలను అభ్యర్థించారు.

వైఎస్సార్ సీపీని గెలిపించండి

శావల్యాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ పాలుబోయిన అనిల్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ మండలంలోని పోట్లూరు, కనమర్లపూడి, వేల్పూరు, తదితర గ్రామాల్లో వడ్డెర హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ళ వెంకట్ విస్తృత స్థాయిలో ప్రచారం కార్యక్రమం శనివారం నిర్వహించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భీమని అంకారావు, ఎంపీటీసీ సభ్యులు దేవనబోయిన పోతురాజు, మండల కోఆప్షన్ సభ్యులు దూదేకుల హుస్సేన్, బీసీ నాయకులు పోట్లూరి ఏడుకొండలు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ముట్లూరి సత్యం, కొణతం ఏరుకలరెడ్డి, పోట్టిపాటి శ్రీను, ఈశ్వరయ్య, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలు కుటుంబాలు చేరిక



26వ వార్డు పర్యటనలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

● అలాగే కర్లకుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థి, వడియరాజులు చేరిక
● కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలుచేసిన సంక్షేమం, ప్రకటించిన మానిఫెస్టోకు ఆకర్షితులైన టీడీపీ వర్గీయులు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. శనివారం పట్టణంలోని పెద్దచెరువు 26వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సమక్షంలో 30 కుటుంబాలకు చెందిన వ్యక్తులు వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే రొంపిచర్ల మండలం కర్లకుంట గ్రామానికి చెందిన వీరయ్య, వడియరాజులు పార్టీలో చేరగా వారందరికి కండువాలను కప్పి ఆహ్వానించారు. వీరయ్య గత స్థానికసంస్థల ఎన్నికల్లో టీడీపీ సర్పంచు అభ్యర్థిగా పోటీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చల్లా శ్రీనివాసరావు, యన్నం రవీంద్రరెడ్డి, షేక్ మాబు, షేక్ నాగూల్‌మీరా, అంజిబాబు, కర్లకుంట గ్రామ నాయకులు పాల్గొన్నారు.

15 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

రొంపిచర్ల: మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన సింగ్ కుటుంబాలు శుక్రవారం రాత్రి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గోగులపాడు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తుండగా వారు పార్టీలో చేరారు. డాక్టర్ గోపిరెడ్డి 15 కుటుంబాల వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. జగన్ మోహన్‌రెడ్డి పాలనకు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిని, డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి ఎంపీటీసీ సభ్యుడు మోతుకూరి వెంకటేష్, జల్లెళ్ల సుభాని సింగ్, మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: యువతి ఆత్మహత్య కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు వన్‌టౌన్ సీఐ సి.హెచ్.కృష్ణారెడ్డి శనివారం తెలిపారు. కంభంపాలెం ప్రాంతానికి చెందిన యువతి, అదే ప్రాంతానికి చెందిన జి. వినయ్‌కుమార్ ఐదేళ్లుగా ప్రేమించుకున్నారు. యువకుడు పెళ్లికి నిరాకరించటంతో మనస్తాపం చెందిన యువతి గత ఏడాది డిసెంబర్ 23వ తేదీన ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు మృతురాలి తల్లి ఎస్తేర్ రాణి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో యువతి ఆత్మహత్యకు వినయ్‌కుమారే కారణమని తేలటంతో నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ



ఈపూరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి భార్యకు ఈపూరు సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం ఇన్సూరెన్స్ చెక్కు ను పంపిణీ చేశారు. మండలంలోని చిట్టాపురం గ్రామానికి చెందిన మెట్టెల ఆదినారాయణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అయితే అతను ఈపూరు సహకారం సంఘంలో సభ్యుడై లోన్ పొంది ఉండటం వల్ల అతనికి ఇన్సూరెన్స్ వర్తించిందని ఈపూరు సహకార సంఘం అధ్యక్షులు బొల్లా బుజ్జి తెలిపారు. ఇందులో భాగంగా రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును ఆయన భార్య మెట్టెల గంగాభవానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చౌడయ్య, సొసైటీ సీఈవో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉదాశీనత వీడండి పకడ్బందీగా విధులు నిర్వహించండి

పీవోలు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్లకు సూచించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ లోతేటి



నరసరావుపేట: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ సిబ్బంది ఉదాసీనతను వదిలి ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు సమాయత్తం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. శనివారం స్థానిక భువనచంద్ర టౌన్‌హాలులో నరసరావుపేట నియోజకవర్గ ఎన్నికల సిబ్బంది పీఓలు, ఏపీవోలు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కొన్ని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాయుధ బలగాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ స్టేషన్లలో ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు ముందస్తుగా ఎవరికి తెలపాలి అనే విషయమై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈవీఎంలలో సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత సెక్టోరల్ ఆఫీసర్లకు తెలియజేయాలని, లా అండ్ ఆర్డర్ విషయమై ఉదాసీనతను వదిలి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీసు సిబ్బంది, అడిషనల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రెస్పాన్స్ టీంలు ఉంటాయని వారికి తెలియజేయాలన్నారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికలు నిర్వహించాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు భయభ్రాంతులను చేయడం, వారిని తీసుకొనిపోవడం వంటి కార్యక్రమాలు జరిగినప్పుడు పోలింగ్ సిబ్బంది అప్రమత్త వ్యవహరించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి. సరోజిని, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 7 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార శనివారం తెలిపారు. బరంపేటలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. అక్కడ 7 బాటిళ్ల మద్యం కలిగి ఉన్న కె. ఆంజనేయులును అరెస్ట్ చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

ఉప్పలపాడులో పర్యటించిన అభ్యర్థులు



గుర్రపు బండిపై వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను తీసుకువస్తున్న గ్రామస్తులు



ఉప్పలపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులకు దిష్టితీస్తున్న మహిళలు

నరసరావుపేట రూరల్: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో శనివారం సాయంత్రం వైఎస్సార్ సీపీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన వీరికి గ్రామస్తులు ఎదురేగి ఘన స్వాగతం పలికారు గుమ్మడికాయలతో మహిళలు దిష్టితీసి హారతులు పట్టారు. కొంతసేపు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అనిల్ వేరే కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్లగా డాక్టర్ గోపిరెడి, వెంకటేశ్వర రెడ్డిలు కార్యక్రమం కొనసాగించారు. నాయకులు కనకా పుల్లారెడ్డి, శనివారపు శివారెడ్డి, పాలకమ్మ వెంకటరెడ్డి, శనివారపు పెదనారపరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శనివారపు వాసుదేవరెడ్డి, ఏసిరెడ్డి సుబ్బారెడ్డి, వడ్డె దేశింగరావు, వడ్డె వీరాంజనేయులు, వెన్నా మాజీ సర్పంచు శిఖినం బాలయ్య, యాదల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ శోధనే దేశ ప్రగతికి జీవం



యడ్లపాడు: ప్రజల మధ్య చీలికలు..వైషమ్యాలను పెంచుతూ సమాజ పురోగతికి అడ్డుగోడలా భావవాదం నిలుస్తుందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహణ కొనసాగుతున్నాయి. స్థానిక నారాయణ ఇంగ్లిష్ మీడియా స్కూల్లో జరిగే సమ్మర్ క్లాసుల్లో భాగంగా శనివారం విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచన అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భావవాదం, భౌతిక వాదం అనే రెండు అంశాలపై అవగాహన కల్పించారు. యడ్లపాడు అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు, మాజీ ఎండో మెంట్ డిప్యూటీ కమిషనర్ పోపూరి గంగయ్య చౌదరి, సభ్యులు ముత్తవరపు రవీంద్రబాబు, పీఆర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు నూతలపాటి కాళిదాసు, నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ చెరుకూరి సృజనచ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.